# కర్నూలు | నంద్యాల వార్త

17 డిసెంబరు 2023 ఆదివారం పేజీలు 4


# బిసిల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం : టిడిపి ఇంచార్జీ టీజీ భరత్



కర్నూలు న్యూసిటి, డిసెంబరు 16, ప్రభాతవార్త: బిసిల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. శనివారం నగరంలోని మౌర్యా ఇన్‌లో టిడిపి వీరశైవ సాధికార కమిటీ అధ్వర్యంలో నిర్వహించనున్న బిసి భరోసా బాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను టీజీ భరత్ అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు వీరశైవ సాధికార కమిటీ నేతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలిస్తేనే ప్రజలకు భవిష యత్తు ఉంటుందన్న ప్రధాన అంశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. వీరశైవ కమిటీతో పాటు ఇతర కమిటీలు కూడ ముందుకు వచ్చి స్వతహాగా కార్యక్రమాలు చేయాలి ్సన అవసరం ఉందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం రాష్ట్ర వీరశైవ సాధికార కమిటీ కన్వీనర్ శివరాజు మాట్లాడుతూ కర్నూలులో టీజీ భరత్ గెలిస్తే నగరం బాగుపడుతుందన్నారు. ప్రజలకు మంచి భవిష్యత్తు కావాలంటే టిడిపిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, నేతలు మల్లిఖార్జున గంగాధర శాస్త్రీ, చంద్రశేఖరప్ప, నవీన్, దామోదర్, కుమార్, మహేష్, శంకరయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే వైసిపి ధ్యేయం - ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



పెద్దకడబూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల పేదప్రజల సంక్షేమమే వైసిపి ధ్యేయమని మంత్రాలయం ఎంఎల్‌ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని హెచ్. మురవణి గ్రామంలో రెండవరోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తితిరుగుతూ సంక్షేమ పథకాలపై ప్రజలతో చర్చించారు. గత నాలుగున్నరేళ్ళ కాలంలో వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు, లబ్దిదారుల కరదీపికలను ప్రజలకు అందజేశారు. అలాగే కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంఎల్‌ఏల వద్దకు రాకుండా సచివాలయాల ద్వారా అన్నిపనులు జరుగుతున్నాయన్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అందకు అనుగుణంగా ఆరి ్థక అభివృద్ది వైపు ప్రజలు అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రవిచంద్రారెడ్డి, రామాంజినేయులు, గజేంద్రరెడ్డి, చంద్రశేఖర్‌ఆచారి, ముక్కరన్న, అర్లప్ప, దేవదానం, పరమేష్ సచివాలయ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రయాణం..ప్రమాదం..!

- నిబంధనలు గాలికి వదిలిన ఆటో డ్రైవర్లు
- ఆటో టాప్‌పై మహిళా కూలీలతో ప్రయాణం
- అధికారులు నిబంధనలు కఠినం చేయాలంటూ పలువురు డిమాండ్





తుగ్గలి, డిసెంబరు 16, ప్రభాతవార్త

మండలంలోని పెండేకల్ ఆర్ఎస్, రాంపల్లి, ముక్కెళ్ళ, మారెళ్లతో పాటు మరిన్ని ప్రాంతాల నుండి వందలాది మంది కూలీలు నిత్యం ప్రయాణం సాగిస్తున్నారు. అయితే ఆటో డ్రైవర్లు నిబంధనలను గాలికి వదిలి ప్రయాణం ప్రమాదమని తెలిసినా కిక్కిరిసిన ఆటోలోనే, టాప్‌పై మహిళా కూలీలతో ప్రయాణం కొనసాగిస్తున్నారు. బ్రతుకుతెరువు కోసం వ్యవసాయ కూలీలు తమ గ్రామాలలో ఉపాధి కరువై గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం వేరే గ్రామాలకు ప్రయాణం సాగిస్తున్నారు. కష్టజీవుల ప్రాణాలతో ఆటో డ్రైవర్లు చెలగాటమాడుతున్నారని పలువురు మండిపడ్డారు. కూలీ కోసం వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరేవరకు ఆయా కుటుంబాల్లో రోజు ఆందోళన నెలకొంటుందని పలువురు అంటున్నారు. కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునే వారు కరువవడంతో ఆటో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా కూలీలతో తిప్పుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆటోడ్రైవర్లు పరిమితికి మించి వ్యవసాయ కూలీలను ఎక్కిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గమనించి ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించి నిబంధనలు ఉల ్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరారు.

## కారుణ్య నియామకానికి అన్న, అక్క అర్హులే..!

**లోకాయుక్త సూచన మేరకు జీవోను సవరించిన రాష్ట్ర ప్రభుత్వం**

**అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉన్న సమయంలో చనిపోతే మృతుని అన్న తమ్ముడు మరియు అక్క చెల్లెలు కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందేందుకు అర్హులని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి అభిప్రాయపడినారు.**

కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :

మృతుడి తమ్ముడు లేదా చెల్లెలు మాత్రమే అర్హులంటూ గతంలో ప్రభుత్వం జారీచేసిన జీవో సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని స్పష్టం చేశారు. మృతుడి అన్న లేదా అక్క కూడా ఉద్యోగం పొందేందుకు అర్హులు అని లోకాయుక్త చైర్మన్ అభిప్రాయ పడ్డారు. సదరు అభిప్రాయంతో ఏకీభవించిన ప్రభుత్వం జీవోలో తమ్ముడు (యంగర్ బ్రదర్), చెల్లెలు (యంగర్ సిస్టర్) అనే పదాలను తొలగించి... సోదరుడు లేదా సోదరి ఉదోగ్యం పొందేందుకు అర్హులు అంటూ సూచించారు. ప్రభుత్వం తాజాగా జీవోలో మార్పులు చేసి, హోం శాఖ నివేధికను లోకాయుక్తకు సమర్పించినట్లు లోకాయుక్త రిజిస్ట్రార్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు. లోకాయుక్త ఆదేశాలతో ఓ బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం జరిగింది. సదరు మృతుని అన్నకు జూనియర్ అసిస్టెంట్గా విశాఖపట్నం జిల్లా పరిధిలో ఉద్యోగం లభించినది. వివరాలలోకి వెళ్తే... తన చిన్న కుమారుడు ఎస్. మహేష్ పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో చనిపోయారని, కారుణ్య నియామకం క్రింద తన పెద్ద కుమారుడు ఎస్. అప్పలరాజుకు ఉద్యోగం ఇవ్వాలని కోరినా అధికారుల స్పందన లేదని, విశాఖపట్నం జిల్లా కొయ్యూర్య ప్రాంతానికి చెందిన సోమల కాంతమ్మ 2021వ సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేసినది. అయితే జీవో 612 ప్రకారం అవివాహితుడైన పెద్ద కుమారుడు చనిపోయినప్పుడు చిన్న కుమారుడు లేదా కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాల్సి ఉంటుందని హోం శాఖ ఉన్నతాధికారులు లోకాయుక్త వారికి నివేధించారు. అయితే ఇటువంటి నింబధన సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేసిన లోకాయుక్త... మానవతా ద్రుక్పధంతో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సాధారణ పరిపాలన విభాగం (జీఏడి ఎ.పి.) అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్పందించిన జీఏడీ అధికారులు... "తమ్ముడు చెల్లెలు మాత్రమే అర్హులు" అన్న పదాలను మార్చి "సోదరుడు లేదా సోదరి అర్హులు" అంటూ జీవో 612కు సవరణ చేసి, జీవో 18 జారీ చేశారు. తాజా సవరణ ప్రకారం మృతిని అన్న ఎస్. అప్పలరాజుకు విశాఖపట్నం జిల్లాలో జూనియర్ అసిస్టెంట్గా ఉద్యోగం ఇచ్చినట్లు సదరు జిల్లా కలెక్టరు లోకాయుక్తకు నివేధికను సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన లోకాయుక్త వారు సమస్య పరిష్కారం కావడంతో శుక్రవారం ఈ ఫిర్యాదుపై విచారణను ముగించారు.

## భక్తి భావానికి ప్రతీక..
# ధనుర్మాసం కృష్ణ మాలిక..

- విష్ణువుకు ప్రతీకరమైన మాసం.. నేటి నుంచి ధనుర్మాసం ప్రారంభం..- నేడు వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు..
- జనవరి 13 వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు....



**కోసిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త : ""మార్గ శీర్షోహం..అంటే 'మాసాల్లో మార్గశీర్షం నేనే' అని భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడి ఉవాచ.. అంటే మార్గ శిర మాసానికి ఎంత ప్రాధాన్యం ఉందో అర్థం చేసుకోవచ్చు..నేటి నుంచి అనగా ఆదివారం నుంచి అన్ని వైష్ణవాలయాల్లో, గృహాల్లో ధనుర్మాస వేడుకలు ఆరంభమవుతున్నాయి... ఈ నెల రోజుల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లాలో నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు"**

"భక్తిభావానికి ప్రతీక ధనుర్మాసం.. మహా విష్ణువుకు ఎంతో ప్రీతికర మాసం కూడా.. అందుకే వైష్ణవులు పరమ పవిత్రంగా భావిస్తారు.. ఈ మాసం ఆదివారం నుంచి ప్రారంభమై జనవరి 13న గోదాదేవి కళ్యాణోత్సవంతో ముగియనున్నది.. ఈ మాసం లో ముక్కోటి ఏకాదశితో పాటు మరిన్ని పర్వదినాలు రానున్నాయి.. తిరుప్పావై పఠించడంతో పాటు నెల రోజుల కాలం ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ కోసం వైష్ణవ ఆలయాలు ముస్తాబవుతున్నాయి..

నేటి నుంచి జనవరి 14వ తేది వరకు ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు జిల్లాలో ఆలయ నిర్వహకులు సమాయత్త మవుతున్నారు.. పవిత్రమైన దత్తాత్రేయ జయంతి ఈ నెల 26న రావడం, అలాగే ఈ నెల 23న గీతా జయంతితో పాటు జనవరి 3న సమ్మాళా ్వర్ల పరమ పదోత్సవం, జనవరి 13న భోగి, గోదా కళ్యాణం అత్యంత వైభవంగా జరగనున్నాయి.. ప్రతి రోజు ఉదయం వేళల్లో తిరు ప్పావై సేవ ఉంటుంది. ఈ నెల రోజుల పాటు విశేష అలంకారం, ప్రత్యేక ఆరాధనలు జరుగుతాయి..

**ధనుర్మాసం విశిష్టత :** ధనుర్మాసం దేవతలకీ బ్రహ్మీ ముహూర్తం లాంటిది. కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్లో చంద్రమాన, సౌరమానలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దాని ప్రకారం చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒకొ ్క రాశిని దాటడాన్ని సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు. ఆయా రాశుల్లో సూర్యుడు సంచరించే కాలాన్ని సౌరమానం అంటారు. సూర్య భగవానుడు ధనుస్సు రాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణం, ధనుస్సులో సూర్యుడుండే కాలాన్ని ధనుర్మాసమని అంటారు. సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించడాన్ని కర్కాటక సంక్రమాణం అంటారు. అక్కడ నుంచి దక్షిణాయనం ప్రారంభవుతుంది. మకర రాశిలో సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని మకర సంక్రమాణం అంటారు.. ధనుర్మాసంలో సూర్య ఆరాధనే ప్రామాణికం కావడంతో సూర్యోదయానికి ముందే ఆరాధనలు, అర్చనలు పూర్తి చేస్తారు.. కర్మయోగం, జ్ఞానయోగం, భక్తి యోగం, కార్తికేయుడు, కాలబైరవుడు, దత్తాత్రేయుడితో పాటు భగవద్గీత అవతరించింది కూడా ఈ మాసంలోనే కావడం విశేషం..మార్గశిర మాసం శ్రీకృష్ణతత్వానికి ప్రతీకగా నిలుస్తుంది.. ఈ మాసంలోనే లక్ష్మిదేవిని, నారాయణుడిని తులసీ దళాలతో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.. ముఖ్యంగా ఈ నెల రోజులు ఇంటి ముందు ముగ్గులు వేయడయం సంప్రదాయం.. ఈ మాసంలోనే హరిదాసు సంకీర్తనలు అందరిని అలరిస్తాయి..

**మహా విష్ణువుకు ప్రతీకరం :** మార్గశిర పౌర్ణమి తర్వాత పాడ్యమి నుంచి వైష్ణవులు ఈ వ్రతానికి శ్రీకారం చుడుతారు..విష్ణుమూర్తికి ఎంతో ప్రతీకరమైన మాసం ధనుర్మాసం.. ధనుస్సంక్రమణ రోజున నదీ స్నానాలు పూజలు, జపాలు చేస్తే మంచిదన్నది భక్తుల విశ్వాసం.. సాక్షాత్తు భూదేవి అవతారమైన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై..ద్రవడ భాషలో 'తిరు' అనగా పవిత్రం అని, పావై అనగా వ్రతం అని అర్థం.. వేదాలు, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని హిందూ పురాణాల్లో పేర్కొన్నారు..

**నైవేద్యంగా :** ఈ మాసంలో శ్రీ మహావిష్ణువును మధుసూదనుడు పేరుతో పూజించి, మొదటి 15 రోజులు చక్కెర పొంగలి లేదా పులగం నైవేద్యంగా సమర్పిస్తారు. తర్వాత 15 రోజులు దద్దోజనాన్ని నివేదిస్తారు. పెళ్లీడుకొచ్చిన అమ్మాయిలు తమ ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలతో పూజ చేయడం వల్ల కోరుకున్న వరుడు లభిస్తాడని నమ్మకం..

2లో

## ఘనంగా శోభానాగిరెడ్డి జయంతి



ఆళ్లగడ్డ, డిసెంబరు 16, ప్రభాతవార్తః ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా ఘాట్ వద్ద శనివారం మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసి చైర్మన్ స్వర్గీయ భూమా శోభానాగిరెడ్డి 55వ జయంతి ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు శోభా నాగిరెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు పెద్దఎత్తున తరలివచా ్చరు. ఈసందర్భంగా మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి ఘాట్ వద్ద తమ తల్లి శోభానాగిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తమ తల్లిదండ్రులైన భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా వారుచేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. నియోజకవర్గంలోని ప్రజల గుండెల్లో వారు శాశ్వతస్థానం సంపాదించుకున్నారన్నారు. ఆ అభిమానమే ప్రతి గ్రామంలో ప్రజలు మాపై చూపిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె తెలిపారు. అనంతరం నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డితో పాటు సీనియర్ నాయకులు శోభమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- కేంద్ర కమ్యూనికేషన్ శాఖా మంత్రి దేవుసిన్హ్ చౌహాన్
- బిజెపి సభకు భారీగా తరలి వచ్చిన జనం
- ప్రొటోకాల్ లేదని సర్పంచ్ భాగ్యరత్న మండిపాటు



కోడుమూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖా మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. కోడుమూరులో భారీ స్థాయిలో నిర్వహించిన బిజెపి సంకల్ప యాత్రకు స్థానిక సర్పంచ్ భాగ్యరత్నకు పిలుపు లేక పోవడం గమనార్హం. దీంతో ఈ సమావేశంకు వచ్చిన సాక్షాత్ జాయింట్ కలెక్టర్ ఉన్నపటికీ తనకు ప్రొటోకాల్ కల్పించలేదని మండిపడ్డారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన బిజెపి పార్టీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మం త్రి ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను వంద శాతం లబ్దిదారులు సద్విని యోగం చేసుకోవాలనే సంకల్పంతోనే తాము ఈ పర్యటనలు చేపట్టామన్నారు. గత నెల 25వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు అన్ని గ్రామ పంచాయితీలలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు మంచి లబ్ధిచేకూరాలనే బిజెపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి నీరు, విద్యుత్, రోడ్ల వంటి మౌళిక సదుపాయాలు కల్పనతో పాటు ఆయస్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో 484 గ్రామ పంచాయితీల్లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే ఇప్పటి వరకు 149 గ్రామ పంచాయితీలో నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయడం జరిగిందన్నారు. జన్ ఔషద దుఖాణాలు ఏ ర్పాటు చేయడం ద్వారా పేదలకు నాణ్యమైన మందలు

● వివరాలు 2లో

# జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

- నాల్గవ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, డిసెంబర్16, ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని 4వ సచివాలయం పరిధిలో గల పింజరిపేటలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొండపేట వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాలనీలో గల సమస్యలను ప్రజలతో మాట్లాడి స్వయంగా తెలుసుకుంటూ కార్యక్రమాన్ని సాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర వ్యవస్థను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుండడంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సీసీ రోడ్లు, జలజీవన్ కింద ఇంటింటికి తాగునీరు, జగనన్న కాలనీలు, సచివాలయ భవనాలు, ఆసుపత్రుల అభివృద్ధి, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నరన్నారు. నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు వచ్చిందని ప్రజలంతా సంతోషంగా ఉంటున్నరన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజల పై ఉందని ఆయన అన్నారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, మండల అభివృద్ధి అధికారి ఏ. శివరామయ్య, ఎంఈవో స్వరూపరాణి, పంచాయతీరాజ్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, విద్యుత్ ఏఈ శ్రీనివాసులు, మండల జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, బనగానపల్లె గ్రామ

# ఆటోను ఢీకొన్న ఐషర్ లారీ..

- లారీల మధ్యలో నుజ్జు నుజ్జు అయిన ఆటో
- ఆటో డ్రైవర్‌తో పాటు ప్రయాణికుడు మృతి

నంద్యాల క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్తః ఐషర్ వాహనం డ్రైవర్ మితిమీరిన వేగం కారణంగా శనివారం రెండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ట్రాఫిక్ సిఐ ఇస్మాయిల్ తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె పట్టణానికి చెందిన ఇక్బాల్ (36) అఫ్రిన్ దంపతులు, ఇక్బాల్ బనగానపల్లె ఒక చెప్పుల దుకాణం నడుపుతూ కుటుం బాన్ని పోషిసు ్తన్నారు. ఇక్బాల్ దంపతులకు అప్సా అనే రెండు సంవత ్సరాల కూ తురు ఉంది. అఫ్రిన్‌కు రెండవసారి గర్భందాల్చి నాలుగు నెలలు నిండడంతో నంద్యాల పట్టణంలో ఓ ప్రైవేట్ ఆసుప్రతికి వెళ్లి వైద్యుల వద్ద చూపించుకోవాల నుకున్నారు. ఈక్రమంలో పరిచయం ఉన్న భాస్కర్‌తో ఆటలో రావడానికి పోవడానికి మాట్లాడుకున్నారు. ఇక్బాల్ భార్య కూతురుతో కలిసి నూనెపల్లె సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. నూనెపల్లె బ్రిడ్జి నుంచి ఆటో కిందికి వస్తుండగా ముందున్న లారీ బ్రిడ్జి కుడివైపు నెమ్మదిగా దిగుతుండగా భాస్కర్ తన ఆటోను నిలుపుకున్నాడు అంతో ఆటో వెనుకనుండి వేగంగా వస్తున్న ఐషర్ వాహనంలో ఆటోను బలంగా ఢీకొని ఎదురుగా ఉన్న లారీ వద్దకు ఈడ్చుకెళ్లింది ఈక్రమంలో ఆటో రెండు లారీల మధ్య చిక్కుకొని నుజ్జు నుజ్జు అయింది. అందులో ఆటో డ్రైవర్ భాస్కర్ (42) ఇక్బాల్ (36) అక్కడికక్కడే మృతి చెందారు. ఇక్బాల్ భార్య అఫ్రిన్‌కు, కూతురు అప్సాకు బలమైన గాయాలు కావడం తో చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాని కి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. నిర్లక్ష్యంగా ఐషర్ వాహనం నడిపిన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# ఎన్నికల కురుక్షేత్రంలో ఎందాకైనా సిద్ధమే...

- వలసవాదులను నమ్మవద్దు
- టీడీపీ జనసేన అభ్యర్థులదే గెలుపు
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు

2లో




నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులదే గెలుపని కార్యకర్తలంతా కలిసికట్టుగా పోరాటం సాగించి జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను, పార్లమెంటు స్థానాన్ని కైవసం చేసుకోవడానికి పోరాటం చేయాల్సి ఉందని టీడీపీ ప్రముఖ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రమైన నంద్యాలలో శనివారం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి ఎన్ఎండీ. ఫరూక్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌గౌడ్, మాండ్ర శివానందరెడ్డి, ఎన్ఎండీ. ఫిరోజ్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, ఏవీ. సుబ్బారెడ్డి, తాతిరెడ్డి తులసిరెడ్డి, రామచంద్రరావు, డా. బాబన్, ఏవీఆర్. ప్రసాద్, గోవిందనాయుడు, ఇలియాస్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దళితునిపై దాడి అవాస్తవం

**-ఎంఎస్ఎం డైరెక్టరు అబ్దుల్ కలాం**

**నంద్యాల క్రైం, డిసెంబరు 16, ప్రభాతవార్త:** దళితుడు బాయికాటి బేనర్జీ అనే వ్యక్తిపై మేం దాడి చేయలేదని దాడిచేశామన్న వస్తున్న వార్తలు అవాస్తవమని ఎంఎస్ఎం డైరెక్టరు అబ్దుల్ కలాం అలియాస్ మార్కెట్ కలాం అన్నారు. స్థానికంగా లేనివారిని మాపై దాడిచేశారంటూ పేర్లు ప్రస్తావిస్తు చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బేనర్జీ చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఇసాక్‌బాషపై మా కుటుంబంపై అసత్య అరోపణలు చేస్తున్నారన్నారు. కేపకే యాజమాన్యం మేం ఇప్పటికి కూడ వారికి ఏదైతే మాట ఇచ్చామో ఆ మాట ప్రకారమే వారి పొలానికి ఇవాల్సిన సొమ్మును ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. కేపకే యాజమాన్యం అక్కడ భూములు సాగుచేయకుండా వదిలేసి నిరుపయోగంగా ఉన్న భూములను కొనుగోలు చేసి అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో దళితులు, ఇతర కులాలకు సంబంధించిన భూములను కొనుగోలు చేసి నంద్యాల అభివద్ధిలో తమవంతు కృషిచేస్తున్నామన్నారు. అలాంటి మా కుటుంబంపై ఎమ్మెల్సీ ఇసాక్ బాషపై అనవసరంగా బురదజల్లె ప్రయతా ్నలు చేస్తున్నారని అజీం ఖండిచారు. దళితులు సోదర సమానులని చాలకాలంగా నాకు సన్నితంగా ఉంటూ వచ్చారు. మాజీ కౌన్సిలర్ మద్దిలేటి, మునయ్య కూడ మాకు ఎంతో సన్నితంగా ఉంటారు. వారి సహాయ సహకారాలు మాకు ఉన్నాయని తెలిపారు. బేనర్జీ కుటుంబ సభ్యులు తమ పొలాన్ని కొనుగోలు చేయాలని మావద్దకి వచ్చి అమ్మడం జరిగింది. ప్రస్తుతం అక్కడ మార్కెట్‌ధర కంటే ఎక్కువ ధరతో కొనుగోలు చేశామన్నారు. అక్కడ రేట్లు లేనిసమయంలో మంచిరేటు ఇచ్చి కొనుగోలుచేసినందుకు దళితులు మమ్ములను అభినందించారని చెప్పుకొచ్చారు. అలాంటి మాపై నిరాధారమయిన అరోపణలు సమంజసం కాదని సమస్య వుంటే కూర్చోని పరిస్కరించాలని అజీం సూచించారు. తమకు అమ్మడం ఇష్టం లేకపోతే వెనక్కు ఇచ్చేందుకు కూడ సిద్ధమని ప్రకటించారు. బేనర్జీపై ఎలాంటి దాడి జరగలేదని కేపకే యాజమాన్యం స్పష్టం చేసింది. మొదట బేనర్జీ కుటుంబ భూమిని అమ్మిన తరువాత టోకెన్ అడ్వాన్సు ఇవ్వడం జరిగింది. ఈనెల 16న కొంత డబ్బు ఇవ్వాలని మధ్యవర్తిద్వారా మాట్లాడుకోవడం జరిగింది. ఆ తరువాత డ్రైనేజీ గుంతలు, అస్తవ్యస్తంగా ఉన్న భూములను శుభ్రం చేసేందుకు సుమారు రూ.60 లక్షలు ఖరుచేసి మట్టితో గుంతలు పూడ్చడం జరిగింది. ఈసందర్భంలో బేనర్జీ వచ్చి మీకు రిజిష్టర్ చేసి ఇవ్వలేదు మాకు భూమి ఎందుక శుభ్రం చేస్తున్నారని పనులు అపమని చెప్పడంతో పనులు నిలిపివేశామన్నారు. పక్కన ఉన్న కొనుగోలు చేసిన భూమిని గుంతులు పూడ్చే క్రమంలో తమ భూమిలో పనిచేస్తున్నారని భావించి వచ్చి కేపకే యాజమాన్యం సిబ్బందిపై అసభ్యకర బూతులతో దూషించారని ఇది మంచిది కాదని చెప్పామన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాషకు అబ్దుల్ కలాం ప్రతిష్టకు భంగం కలిగించడం మంచి పద్దతి కాదని హితువు పలికారు. రాజకీయాలు, కులాలకు సంబంధించిన సమస్య కాదని అనవసరంగా అధికార పార్టీ నాయకుల పేర్లు, కులాల మధ్య బేధాభిప్రాయాలు సృష్టించవద్దని కోరారు.

## ఎన్నికల కురుక్షేత్రంలో ఎందాకైనా సిద్ధమే...

**(మొదటి పేజీ తరువాయి)** ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రజల సహాయ సహకారాలతో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి సేవ చేసే భాగ్యం లభించిందన్నారు. వలస వచ్చిన వాదులను నమ్మవద్దని ఖర్చుకు వెనుకాడే సమస్యే లేదని గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. రాబోయే మూడు నెలల్లో జరిగే ఎన్నికల కురుక్షేత్రంలో టీడీపీ పార్టీ గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మనియార్ ఖలీల్, వాహిద్ హుస్సేన్, సుబ్బరాయుడు, పోతుల రవి, కౌన్సిలరు దూదేకుల జైనాబీ, జనసేన నాయకులు నందు, చందుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు

**(మొదటి పేజీ తరువాయి)** పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఖలీల్, గ్రామీణ నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సాయికృష్ణ, వైసీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అబ్దుల్ ఫైజ్, నూకల వెంకటసుబ్బయ్య, గాధంశెట్టి వేణుగోపాల్, ఎంపిటిసిలు తాహీద్, వెంకటసుబ్బయ్య, తీర్థంరెడ్డి, సూరా కిషోర్, చక్రవర్తి టాకీస్ సాధక్, జి.వి.కృష్ణ, ఆకుల కిట్టు, అహమ్మద్, పోలూరు కృష్ణ, లచ్చన్న, రాముడు, వెంకట సుబ్బయ్య, వార్డుమెంబర్ సురేష్, నారాయణ, మహమ్మద్ గౌస్, 102 బూత్‌కమిటీ కన్వీనర్ సునార్ ఎగ్బల్, 103 బూత్ కమిటీ కన్వీనర్ మధు, 104 బూత్‌కమిటీ కన్వీనర్ సాధక్, 110 బూత్ కమిటీ కన్వీనర్ శ్రీరాములు, 14వ వార్డుమెంబర్ దుర్గాప్రసాద్, 15వ వార్డుమెంబర్ జి.టి.వెంకట్రామిరెడ్డి, 107 బూత్ కమిటీ మెంబర్ అబ్బాస్, సచివాయ కన్వీనర్ ప్రసాద్, ఇలాహీ హోటల్ రఫి, ఉప్పరి మద్దిలేటి, చాకలి శ్రీను, హుస్సేన్, ఫ్రూట్ మర్చంట్ ఖలీల్, కూరగాయల రహిమాన్, సైకిల్ షాప్ మహబూబ్ వలి, సజ్జాత్ హుస్సేన్, లాయర్ సాజిద్ హుస్సేన్, జి.టి.వెంకట్రామిరెడ్డి, గౌండా వలి, ఆటోనగర్ సయ్యద్, తెలుగుపేట మద్దయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి భావానికి ప్రతీక..ధనుర్మాసం కృష్ణ మాలిక..

**(మొదటి పేజీ తరువాయి)**

**ఉత్తరద్వార దర్శన భాగ్యం :** పరమ పవిత్రమైన ధనుర్మాసంలో మరో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి.. ఈ రోజున అన్ని వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది.. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి.. ముక్కోటి ఏకాదశి పర్వ దినాన ఉపవాసం ఉంటే మూడు కోట్ల ఏకదశుల వ్రతం ఆచరించినంత ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం..భక్తి మార్గం చేత భగవంతుడిని సులభంగా వశపరుచుకోవచ్చని నిరూపించిన ఆరాధన తపస్విని గోదాదేవి, ఈ మాసంలో మనం ఎక్కడ చూసినా ఏ ఇంటి ముంగిట చూసినా రంగవల్లులు, హరిదాసుల సవ్వడి, జంగం దేవరలు, బుడబుక్కలవారు, ఇంటి ముందు హరివిల్లుల మధ్యలో గొబ్బెమ్మలు, గంగిరెద్దు, ఈ నెల పొడవునా అంతా పండుగ వాతావరణమే కనిపిస్తుంటుంది.. రైతులు ఆరుగాలం పండించిన పంటలు, గో పూజలతో తెలుగు వారి లోగిళ్లల్లో కనిపించే సందడి.. ఆ సందడికి నేడు ప్రారంభం..

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి) :** ఇందులో భాగమే ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా 5 లక్షల మందికి ఆరోగ్య రక్ష భీమాను అందజేశామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, సిఈవో నాసర్‌రెడ్డి, కర్నూలు ఆర్డీవో హరిప్ర సాద్, సిపివో హిమప్రభాకర్, డిపివో నగరాజునాయుడు, బిజెపి నాయకులు నీలకంఠం, డా.పార్థసారధి, విరుపరెడ్డి, ఎంపీపీ రూతమ్మ, ఖాదీబోర్డు మాజీ చైర్మన్ చంద్రమౌళీ, సా ్థనిక బిజెపి నాయకులు ప్రేమకుమార్, సరేంద్ర, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లేకల్ గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వండి

**ఆస్పరి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిల్లేకల్ గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులపై సమాచారం అడిగినా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అట్టేకల్ గ్రామానికి చెందిన బత్తిన జగన్‌మోహన్‌బాబు ఆరోపించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి ఎన్ని నిధులు వచ్చాయి ఎంత ఖర్చు చేశారు పూర్తి వివరాలు ఇవ్వాలని పంచాయతీ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసినట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టానికి దరఖాస్తు చేసుకుని గత నాలుగునెలలైనా పూర్తి సమాచారం ఇవ్వలేదన్నారు. బిల్లేకల్ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై పంచాయతీకి వచ్చిన నిధులపై స.హ చట్టం ద్వారా అడిగితే పంచాయతీ నుండి సమాధానం ఇవ్వడం లేదన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు. స.హ చట్టం ప్రకారం 2019 నుండి 2023 ఆగష్టు వరకు చేసిన సిసిరోడ్లు, డ్రైనేజీలు, గ్రామ తీర్మానాలు, ఏపనులు చేపట్టారు ఎంత ఖర్చు చేశారో 14వ, 15వ ఆర్థిక సంఘం నిధుల పట్టికు ఇవ్వాలన్నారు. అలాగే ఎన్ఆర్ఈజిఎస్ నిధులు ఏ పనులకు ఖర్చుపెట్టారో వాటికి సంబంధించి ఎం బుక్‌లు, వర్క్‌ఐడి బిల్లులు జిరాక్స్ కాపీలు ఇవ్వాలన్నారు. అలాగే స్థానిక కూరగాయల మార్కెట్ వేలంపాట పాడిన అమౌంట్ వివరాలు ఇవ్వాలన్నారు. ఈ పనులకు సంబంధించిన మొత్తం బిల్లుల జిరాక్స్‌ల కోసం కూడా రూ.2700లు ట్రెజరీలో చలానా ద్వారా చెల్లించామన్నారు. పూర్తి సమాచారం ఇవ్వకపోవడంతో స.హ చట్టం కమీషనర్‌కు నివేదికను స్పీడ్ పోస్టు ద్వారా పంపామన్నారు.

## ఐదో రోజుకు చేరిన అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె

**గడివేముల, డిసెంబర్16, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎన్నికల్లో అంగన్‌వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కంటే అదనంగా వేతనాలు ఇస్తానని హామీ ఇచ్చాడని, ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు గూడ వసంతలక్ష్మి, రామచెన్నమ్మ, రాములమ్మ అన్నారు. ఈ మేరకు శనివారం ఐదో రోజు తమ నిరవధిక నిరసన దీక్షను కొనసాగించారు. అంగన్‌ఆడీ వర్కర్స్ అండ్ హెల్పర్ ్స యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మెబాట చేపట్టామని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్మికుల సమసయలను పరిష్కారం కోసం నాలుగన్నర సంవత్సరాలుగా ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రాలు అందజేయడం, శాంతియుత నిరసనలు, ధర్నాలు అనేక రూపాల్లో హక్కుల కోసం పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అంగన్‌వాడీలకు సుప్రీంకోర్టు తీర్పురరకారం గ్రాట్యుటీ కనీస వేతనాలు పెంచాలని, ఆరు నెలల నుంచి బకాయి పడ్డ సెంటర్ అద్దెలు, టీఏ బిల్లులు తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆయాలు పదోన్నతులు కల్పించి, రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌లుగా గుర్తించి వేతనాలు ప్రమోషన్లు కల్పించాలని వారన్నారు. మెడికల్ లీవులు సౌకర్యం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నానారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి అంగన్‌వాడీ వర్కర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు పాల్గొన్ననరు.

## పార్టీ విజయం కోసం పనిచేయాలి - ధర్మవరం సుబ్బారెడ్డి

**బేతంచెర్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల్లో పనిచేసే వారిని గుర్తించి పదవులు ఇస్తుందని పార్టీ పదవులు పొందిన నాయకులు పార్టీ విజయం కోసం పనిచేయాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి హితవు పలికారు. స్థానిక పార్టీ కార్యాలయం నందు డోన్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన బలపాలపల్లెకు చెందిన పిక్కిలి ఆంజనేయులు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సీతారామాపురం పుల్లురు మద్దయ్యలను శనివారం ధర్మవరం సుబ్బారెడ్డికి పూలమాలలువేసి కృతజ్ఞతలు తెలిపారు. వీరి ఎంపిక పట్ల పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలలో రావూస్ జయభేరి

**-రాష్ట్రస్థాయి ఖో-ఖో సౌత్ జోన్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక**

**ఎమ్మిగనూరు రూరల్ డిశంబరు 16 ప్రభాతవార్త :** పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని గురువారం, శుక్రవారం జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో 10 పతకాల పంటను సాధించారు. 4+100 మీటర్స్ రీలేలో విజయ్, ఉపేంద్ర, హరన్. జయశంకర్ రెండవ స్థానం సాధించారు. అలాగే 4+100 మీటర్స్ రీలేలో నందిని, రేఖ, పద్మావతి, జ్యోతి మూడవ స్థానం సాధించారు. 800 మీటర్స్ సింగిల్ ఈవెంట్‌లో ఉపే ంద్ర రెండవ స్థానాన్ని సాధించారు. 100 మీటర్స్ సింగిల్ ఈవెంట్లో నందిని మూడవ స్థానం సాధించడం జరిగింది. ఈ అథ్లెటిక్స్ పోటీల్లో రిలే 8 పతకాలు, సింగిల్ ఈ వెంట్లో 2 పతకాలు సాధించడం జరిగింది. అంతేగాక తమిళనాడు రాష్ట్రంలోని తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ తిరువారూర్ లో జరిగే రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ ఖో-ఖో పోటీలకు నందిని, రేఖ, పద్మావతి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని రావూస్ కళాశాల సీఈవో తిరుమలరెడ్డి తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమా అధ్యాపకులు ధనుంజయ, గోవిందు, మిగిలిన అధ్యాపక బృందం పథకాలు సాధించిన విద్యార్థుల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడా ప్రతిభా విద్యార్థులకు సన్మానం

**ఆదోని లీగల్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పట్టణంలోని మండిగిరిలో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచినందుకు శనివారం ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సుజాన ఆద్వర్యంలో విద్యార్థులను ఘనంగా సన్మానించడం జరిగింది. సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నంద్యాలలో ఈ నెల 10,12వ తేదీల్లో జరిగిన త్రోబాల్ పోటీల్లో పి యశ్విి, 12,14వ తేదీల్లో జరిగిన క్రికెట్ పోటీల్లో వై అబ్దుల్ రెహమాన్‌లు విశేష ప్రతిభను కనబరిచి గోల్డ్‌మెడల్‌ను కైవసం చేసుకున్నారు. అలాగే పాఠశాలలో సహోజ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రోజీ సెల్డాన్, హెచ్‌ఎం సిస్టర్ సుజానలు విజేతలు, వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు నరసన్నను కూడా అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సిస్టర్ సుజాన మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండ క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రీడలు బంగారు భవిష్యత్తుకు పునాదులు అవుతాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభ పరిణామం

**ఆదోనిలీగల్, డిసెంబర్16, ప్రభాతవార్త;** స్థానిక మిల్టన్ గ్రామర్ హైస్కూల్‌లో వెటరన్స్ స్పోర్ట్స్ మీట్ తిరుపతిలో జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్‌లో బలిజ, కాపు, వనిత పి.హరిత పాల్గొన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 200 మీటర్ల విభాగంలో గోల్డ్‌మెడల్, 5 కి.మీ. విభాగంలో సిల్వర్‌మెడల్ సాధించారు. కాపు, బలిజ సంఘం ఆధ్వర్యంలో మిల్టన్ స్కూల్ ఆవరణలో పి.హరిత, సుశీల, లావణ్యలను స్కూల్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి.హరిత మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని బహుమతులు గెలుపొందాలన్నారు. అంతేగాకుండా నేటి ప్రపంచంలో పురుషులతో పాటు అన్ని రంగాల్లో విజయపథంలో దూసుకుపోతున్న మహిళలను ఈ సందర్భంగా కొనియాడారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణిస్తుండడం శుభ పరిణామమని చెప్పారు. నాడు స్త్రీలు ఇంటికి మాత్రమే గెలిచేవారని, నేడు ఇంటి బయట కూడా గెలిచి ప్రపంచానికి స్త్రీ పాత్రను గొప్పగా చాటి చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మిల్టన్ స్కూల్ కరస్పాండెంట్ రమేష్‌బాబు, కాపు, బలిజ సంఘం అధ్యక్షులు కె.రంగస్వామి, కార్యదర్శి చందం మల్లికార్జున, మాజీ ఫుట్‌బాల్ క్రీడాకారుడు గోపాల్, భీమలింగప్ప, శేషన్న, శీను, వెంకటేశులు, వీరేష , సూరి, మాణిక్యరెడ్డి, మండిగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుసంఘం జిల్లా మహాసభల కరపత్రాలు విడుదల

**హొళగుంద, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో శనివారం స్థానిక బస్టాండ్ నందు ఈ నెల 18,19వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే ఏపి రైతుసంఘం 10వ జిల్లా మహాసభల కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప, రైతుసంఘం మండల అధ్యక్షుడు కృష్ణలు మాట్లాడుతూ ఏపి రైతు సంఘం(ఏఐకెఎస్)జిల్లా 10వ మహాసభలు చాలాకాలం తర్వాత ఎమ్మిగనూరు పట్టణం అతిథ్యం ఇవ్వబోతున్నాయన్నారు. ఈ జిల్లా మహాసభలకు భారీగా హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం నాయకులు మౌలాసాబ్, మల్లయ్య, గురు, పంప, వాసప్ప, గురునాథ్, బద్రి, మంజు, పరశు రాం, చంద్ర, ఈరన్న, గాదిలింగ, సుధాకర్ తదితరులున్నారు.

## కురువల సింహగర్జనను జయప్రదం చేయాలి

**హొళగుంద, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఈ నెల 24న ఆలూరు డిగ్రీ కళాశాలలో జరిగే మాదాసి-మాదారి కురువ మహా సింహగర్జన జయప్రదం చేయాలని బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్ పిలుపునిచ్చారు. శనివారం హొళగుందలోని శ్రీ బీరలింగేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్‌లను కనకశ్రీ యూత్ నాయకులు సంగొల్లి రాయన్న అభిమానులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదాసి-మాదారి కుల బాంధవులు, కనకశ్రీ యూత్ నాయకులు, పెద్దలు, సంగొల్లి రాయన్న అభిమానులు పెద్దసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో మాదాసి-మాదారి కురువ సంఘం రాష్ట్ర, జిల్లా, తాలుక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండలంలో పలుచోట్ల సేవాకార్యక్రమాలు

**వెల్దుర్తి, డిసెంబర్16, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో శల్యవైద్య నిపుణుడు కీర్తిశేషులు వైద్యం గిడ్డయ్య వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వైద్యం రామానాయుడు, హెల్పింగ్‌హా ండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడుతో కలిసి శనివారం పలుసేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా వైద్యం గిడ్డయ్య చిత్రపటానికి అతిథులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండలంలోని రామళ్లకోట గ్రామంలోని ఆరుగురు, సూదేపల్లితో పాటు కల్లూరు మండల రైతులను శాలువ, పూలమాలలతో సన్మానించారు. బ్రహ్మగుండం సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న మాధవమ్మను సైతం సన్మానించారు. రామళ్లకోటలో ఫించన్ పోగొట్టుకొని మంచాన పడిన పూజారి దుగ్గిశాంతయ్యకు వారు కొంత నగదును, దుప్పట్లను అందించారు. అదేవిధంగా నిరుపేదలకు అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధగురు పీఠాధిపతి ఎల్లప్పస్వామి, వైద్యం రామానాయుడు, హెల్పింగ్‌హ్యాండ్స్ హరిసింహానాయుడు, వైద్యం హరినాథ్, బలిజశ్రీరాములు, హరి, ఈశ్వర్, రామగిడ్డయ్య, నాగప్ప, అంజి తదితరులు పాల్గొన్నారు.

**---ప్రతి ఒక్కరు సేవామార్గంలో పయనించాలి..**

పట్టణంలోని నారాయణరెడ్డి నగర్‌లో గుడారాలు వేసుకొని బిక్షాటన చేస్తూ జీవనం చేసుకుంటున్న నిరుపేదలకు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు దుప్పట్లను, వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడెక్కడో ఖర్చు చేస్తున్న మనమందరం నిరుపేదలకు తమ వంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవామార్గంలో పయనించాలన్నారు. చలి పెరుగుతున్న ఈ తరుణంలో దుప్పట్లు పంపిణీ చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, బుడగజంగం సంఘం నాయకులు ఈబూదిబాలు, మద్దిలేటి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక

**కర్నూలు విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా తిరుపతిలో స్థానిక వైఖానస కళ్యాణ వేదిక బైరాగిపట్టిన తిరుపతి నందు రాష్ట్ర బ్రహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదిక తిరుపతి బ్రహ్మణ సమాజం సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమైక్య రాష్ట్ర యువజన అధ్యక్షుడు వేదం హరిప్రసాద్ తెలిపారు. ఈవివాహ పరిచయ వేదికకు కన్వీనర్‌గా నరసింహాచార్య, వేదం హరిప్రసాద్ 9949239851లు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వధూవరులను సహినంగా సహృదయంతో ఈయొక్క బ్రహ్మణ కుటుంబాలు అందరు భాగస్వాములు కావాల్సిందిగా తిరుపతి బ్రహ్మణ సమాజం అధ్యక్షుడు భీమా బాలాజీ, కొత్తపల్లి అజయ్‌కుమార్‌లు కోరారు.

## అంగన్వాడి కేంద్రాలను ప్రారంభిస్తున్న మండల అధికారులు

**పగిడ్యాల, డిశంబరు 16, ప్రభాతవార్త :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ అంగన్వాడి కేంద్రాలకు తాళాలు వేసిఐదు రోజులుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపట్టారు. దీంతో వివిధరూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో జిల్లా అధికారుల అదేశాలమేరకు శనివారం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లచేత పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు గాను అంగన్వాడి కేంద్రాలకు వేసిన తాళాలను మండల అభివృద్ధి అధికారి బివి.రమణ, మండల విస్తరణాధికారి బిఎల్.నాగేంద్రయ్య, రెవెన్యూసిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆయాగ్రామాలకు చెందిన సర్పంచ్‌లు అంగన్వాడి కేంద్రాలకు వేసిన తాళాలను తొలగించి ప్రారం భించారు. పగిడ్యాల సర్పంచ్ పెరుమాల శేషన్న, గణపురం సర్పంచ్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శోభమ్మ జయంతి వేడుకలు

**చాగలమర్రి, డిసెంబర్16, ప్రభాతవార్త:** స్థానిక మహబూబ్ టాకీస్ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆళ్లగడ్డ దివంగత ఎమ్మెల్యే శోభానాగిరెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శోభానాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అన్సర్ బాషా మాట్లాడుతూ దివంగత శోభానాగిరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా ప్రతిఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలు అందించారన్నారు. అలాగే ఇప్పుడు కూడా 2024 ఎన్నికల్లో శోభమ్మ కుమార్తె అయిన మాజీ మ ం త్రి భూమా అఖిలప్రియను అందరం కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మైనార్టీసెల్ నాయకులు కొలిమి ఉసేన్‌వలి, కొలిమి మాబుషరీఫ్, గుత్తి నరసింహులు, ముల్లా అజీమ్, అలంసాగారి మౌలాలి, అనిఫ్, ముల్లా గఫార్, కొలిమి సోను, రియాజ్, నాగూర్ బాషా, మగ్బుల్, కొలిమి అస్రఫ్, కొలిమి సాదాబ్, రాజేష్, జిలేబి షరీఫ్, వలి తదితరులు పాల్గొన్నారు.

## బోడబండ గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన- మాజీ ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు డిశంబరు 16 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిధిలోని బోడబండ గ్రామంలో పర్యటించి గ్రామంలో కార్తీక మాసం చివరిరోజు సందర్భంగా గ్రామంలో గల శ్రీ అంజనేయ స్వామి దేవాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బీవీ జయనాగేశ్వరరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించుకున్నారు. అలాగే గ్రామంలో ఆయన పర్యటించారు. ఆయన పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి మూల్యాంకన నిధులను దిగమింగిన విద్యాశాఖాధికారులను సస్పెండ్ చేయాలి

**కర్నూలు విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** ఎస్ఎస్‌సి మూల్యాంకన నిధులు రూ.70 లక్షలు వాటాలు వేసుకొని దిగమింగిన విద్యాశాఖాధికారులు, డిఈఒను సస్పెండ్ చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేస్తు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ధర్నానుద్దేశించి బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు రామశేషయ్య మాట్లాడుతూ 2022-23 విద్యాసంవత ్సరానికి సంబంధించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకన ముగిసి 9 నెలలు గడుస్తున్నప్పటికి ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన దాదాపు రూ.70 లక్షల మూల్యాంకన సొమ్మును నేటికి చెల్లించలేదు. పదేపదే అధికారులను అడిగితే ఇప్పటికి కేవలం ఇప్పటికి కేవలం 20 శాతం సొమ్మును అనగా ఒక్కో ఉపాధ్యాయునికి సరాసరి రూ.6 వేలు రావాల్సి ఉండగా కేవలం ఒక్కొక్కరికి రూ.1500 నుండి రూ.2000లు మాత్రమే జమచేశారని అందరికి ఇచ్చినట్లు ఉపాధ్యాయులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. మిగిలిన సొమ్ము ఏవరి ఖాతాలో జమచేశారో అధికారులు చెప్పాలన్నారు. అసిస్టెంటు కమిషనరు మరికొంతమంది సిబ్బంది కూడ గట్టుకొని వాటాలు వేసుకొని దిగమింగారని పేర్కొన్నారు. ఎన్నిసార్లు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు విన్నవిం చినప్పటికి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారుల తీరుమారకుంటే తగినరీతిలో సమాధానం చెప్తామని బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు రామశేషయ్య, జిల్లా అధ్యక్షులు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కార్యదర్శి నందీశ్వరుడు అధికారులను హెచ్చరించారు.

## విద్యాసాయి విద్యసంస్థకు అవార్డు ప్రదానం

**మద్దికెర, డిసెంబరు 16, ప్రభాతవార్త :** భారతదేశంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన మరియు వినూత్న పాఠశాలలు లెర్నింగ్ డెవలప్‌మెంట్ మరియు కమ్యూనిటీ సుసంపన్నత గల పాఠశాలగా మార్చినందుకు గుర్తింపుగా స్కూల్ ఎక్సలెన్స్ అవార్డులు 2023-24ప్రఖ్యాతగాంచిన బ్రెయిన్‌ఫీడ్ మ్యాగజైన్ జాతీయ విద్యాసదస్సు హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్ హైటెక్ సిటీ హైదరాబాద్ నగరంలో జరిగింది. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ప్రభుత్వ, ప్రైవేటు రంగానికి సంబంధించిన విద్యాసంస్థల విశ్వవిద్యాలయాలకు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డులు అందచేయడం జరిగింది. శ్రీ విద్యాసాయి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల మద్దికెర కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ అవార్డును కరస్పాండెంట్ వెంకట్ మాధవ్ మరియు ప్రిన్సిపల్ సునీత ఈ అవార్డును అనంత కృష్ణ, బ్రెయిన్ ఫీడ్ మ్యాగజిన్, కెవి బ్రహ్మం మరియు టీచర్ ఎమ్మెల్యే రామచంద్రరెడ్డి, అజిత్ గోశల్ అకాడమీ వారిచే ఈ అవార్డును అందుకోవడం జరిగిందని యాజమాన్యం తెలిపింది.

## మైపర్‌లో ఘనంగా సైంటిఫిక్ సెషన్

**కర్నూలు విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు సైంటిఫిక్ సెషన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్ ప్రారంభించి సైంటిఫిక్ సెషన్స్ వల్ల విద్యారుల్లో నైపుణ్యతను పెంపొందించుటకు ఎంతో ఉపయోగపడుతుందని అప్పుడప్పుడు ఈసైంటిఫిక్ సెషన్స్ వల్ల వారిలో ఉన్న సృజనాత్మకత కాంపిటే స్పిరిట్ వక్యాబులరీ మొదలగునవి పెంపొందించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈసందర ్భంగా విద్యార్థులు వివిధ డిపార్టుమెంట్లుకు సంబంధించిన పోస్టర్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. వీటిలో అత్యుత్తమైన వాటికి బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.జె రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సరేష్, అకాడమిక్ డీన్ డా.రాజ్‌కుమార్, డా.శేహెనా, డా.రఘువీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయాను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయుసీ డిమాండ్

**బనగానపల్లె, డిసెంబర్16, ప్రభాతవార్త:** మండలంలోని గోవిందిన్నె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆయాగా పనిచేస్తున్న లక్ష్మిదేవిని తొలగించడం అన్యాయమని ఏపీ గవర్నమెంట్ స్కూల్ ఆయా అండ్ స్వీపర్స్ యూనియన్ మరియు ఏఐటీయుసీ అనుబంధ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శివబాలకృ ష్ణ అన్నారు. బనగానపల్లె పట్టణంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట ఏఐటీయుసీ అధ్యక్షులు రవి అధ్యక్షతన స్కూల్ స్వీపర్స్ శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, శివబాలకృష్ణ, ఏపీ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఏ.శివయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలకృష్ణ, శివయ్యలు మాట్లాడుతూ లక్ష్మిదేవికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా పనిలో నుంచి తొలగించడం అన్యాయమని, గతంలో వేతనాలు రాకున్నా ఆమె కష్టపడి పనిచేసిందని తెలిపారు. కేవలం రూ.6వేల వేతనంతో పనిచేస్తున్న కూడా ఆమె పైన అధికారులు శీతకన్నువేసి పిచ్చుక పై బ్రహ్మాస్త్రం అన్నట్లుగా ఆమెను విధుల్లో నుంచి తొలగించడం చాలా అన్యాయమని, బాధాకరమైన విషయమని ఆమెను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు తెలిపారు. అవసరమైతే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఆమెను విధుల్లోకి తీసుకోకపోతే స్థానిక హెచ్ఎం, ఎంఈవో బాధితులవుతారని వారు హెచ్చరించారు. ధర్నా అనంతరం సీఆర్‌పీ సుధాకర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏ.సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు సంజీవులు, శివనాగయ్య, ఏఐటీయుసీ కార్యదర్శి కుళాయిస్వామి, బాధితురాలు లక్ష్మిదేవితోపాటు కార్మికులు పాల్గొన్నారు.

## కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు ఇవ్వకపోతే ఉద్యమాలు ఉధృతం

**ఆలూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు ఇవ్వకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని కురువ సంఘం రాష్ట్ర నాయకురాలు బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ శశికళ కృష్ణమోహన్ అన్నారు. శనివారం మొలగవల్లి గ్రామంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కురువలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు జారీ చేయకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్లే కురువలకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు వచ్చే ఎన్నికల్లో రాయలసీమలో అత్యధిక జనాభా కలిగిన కురువలకు ఎంపి, ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెలు, మేకల కాపరులకు వయో పరిమితి లేకుండ రూ.10లక్షల జీవన భీమా పథకం అమలు చేయాలన్నారు. మాదాసి-మాదారి కురువల హక్కుల సాధన కోసం ప్రతిఒక్కరు ఉద్యమించాలన్నారు. ఈ నెల 24న ఆలూరులో జరిగే కురువ మహాగర్జనకు మాదాసి-మాదారి కురువ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌మోహన్, నాయకులు దేవేంద్రప్ప, మాణిక్యరెడ్డి, తిమ్మప్ప, హనుమప్ప, వెంకటరాముడు, రాజు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ఆదోనిలీగల్, డిసెంబర్16, ప్రభాతవార్త;** విద్యుత్ వారోత్సవాల ముగింపు సందర్భంగా విద్యుత్ పొదుపుపై శనివారం విద్యుత్‌శాఖ ఈఈ సుధాకర్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ పాఠశాల (ఎన్ఎంహెచ్)లో 9, 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దాదాపు 6 పాఠశాలల విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు కూడా బహుమతులను అందజేస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈ నాగభూషణంలు తెలిపారు. అనంతరం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల్లో విద్యార్థులకు విద్యుత్ పొదుపుఐ అవగాహన కల్పించారు. విద్యుత్ ఆదా మనందరి బాధ్యత అని సూచించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలకు బిఎస్‌పి పార్టీ అండగా ఉంటుంది

**ఆత్మకూరు డిసెంబర్16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు అన్ని విదాలుగా పెద్దపీత వేస్తామని చెప్పి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని బహుజన్ సమాజ్ పార్టీ శ్రీశైలం నియోజకవర్గం ఇంచార్జీ పల్లె చంద్రశేఖర్ తెలిపారు. శనివారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మెలో కూర్చోని సంపూర్ణమైన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కంటె అంగన్‌వాడి జీతాలు తక్షణమే అత్యదికంగా పెంచి అంగన్‌వాడి కార్యకర్తలకు, హెల్పర్లకు ఉద్యోగ భరోసా కలి ్పంచాలని అన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అంగన్‌వాడి కార్యకర్తలు జీతభత్యాలపై చిన్న చూపు చూడడం తగదని ఘాట్‌గా హెచ్చరించారు. అంగన్‌వాడి కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పనికి తగ్గా వేతనం అందించకపోవడంలో నిర్లక్ష్య దోరణిగా వైసిపి ప్రభుత్వం వ్యవహరిస్తు ందని తెలిపారు. అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించి పెండింగ్ భృతి, ఉదో ్యగ భద్రత లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదన్నారు. వీరు చూసే దీక్షలకు బహుజన్ సమాజ్‌పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నియోజకవర్గ కార్యదర్శి శ్యామ్, అంగన్‌వాడి అసోసియేషన్ అధ్యక్షురాలు మంజుల, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, ప్రమీలమ్మ, వాణి, చెన్నమ్మ, సజాత తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సీనియర్ రెసిడెంట్ పోస్టుల ఇంటర్వ్యూలు

**ఆదోనిలీగల్, డిసెంబర్16, ప్రభాతవార్త;** ఆదోనిలో కొత్తగా నిర్మాణమవుతున్న మెడికల్ కళాశాలకు సంబంధించిన సీనియర్ రెసిడెంట్ పోస్టుల నియామకాల భర్తీ కోసం శనివారం ఆదోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (ఆదోని ఏరియా ఆస్పత్రి)లో జరిగిన ఇంటర్వ్యూలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఇంటర్వ్యూలకు కర్నూలు మెడికల్ కళాశల ప్రిన్సిపాల్ డాక్టర ఎస్.కె.వాణిశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ఇంటర్వ్యూలు జరిపారు. డెంటల్, గైనిక్, అనస్థీషియాలకు సంబంధించి పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. దాదాపు 13 మంది అభ్యర్థులు ఇందులో పాల్గొన్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె.వాణిశ్రీ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు జాబితా తయారు చేసి విజయవాడ హెడ్ ఆఫీసుకు పంపుతామన్నారు. ఆ తర్వాత ఫలితాలు వెల్లడవుతాయన్నారు. ఏది ఏమైనా ఈ పోస్టులకు సంబంధించిన ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయని ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీల న్యాయపోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు



**కర్నూలు న్యూసిటీ, డిసెంబరు 16, ప్రభాతవార్త:** కనీస వేతం నెలకు రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, అమలు చేయాలని వేతనంలో సగం మొత్తం పింఛనుగా ఇచ్చి పదవీ విరమణ సమయంలో రూ,5 లక్షలు ఇవ్వాలని మీని సెంటర్లను ప్రధాన కేంద్రాలుగా గుర్తించడంతో పాటు పదోన్నతులు కల్పించాలని, సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబలంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి, భీమా అమలు చేయాలనే ప్రధానమైన డిమాండ్లతో పోరాటం చేస్తున్న అంగన్‌వాడీలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షులు బిటి నాయులు పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ సిబ్బంది తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ అందోళనచేస్తున్నారని జగన్‌రెడ్డి పాదయాత్రలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి టీచర్‌తోపాటు ఆశా కార్యకర్తలను అదుకుంటానని తెలంగాణలో ఇస్తున్న వేతం కంటే రూ.1000లు అదనంగా ఇస్తానని హామి ఇచ్చి న విషయాన్ని గుర్తుచేశారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అంగ న్‌వాడీలు సంక్షేమానికి పూర్తిగ దూరమయ్యారని ఆదాయ పరిమితి నిబంధనల పేరుతో సంక్షేమ పథకాల్లో కోత పెట్టారన్నారు. తక్కువ బడ్జెట్ ఉన్నప్పటికి చంద్రబాబు అంగన్‌వాడీల జీతాలు పెంచి సంక్షేమం అందించారని గుర్తుచేశారు. నవరత్నాలకు రూపొందించిన నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో నెలవారి కుటుంబ ఆదాయం రూ.10 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలకు మించరాదని ఈనిబంధన వల్ల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో 51,299 మంది అంగన్‌వాడీలు పథకాల ఆర్థికసాయం కోల్పోతు న్నారని అదేవిధంగా ఫించన్లు, అమ్మఒడి, ఇళ్ళపట్టాలు, గృహనిర్మా ణాల్లో రాయితీలు అందడంల లేదన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని చంద్రన్న ముఖ్యమంత్రి అవ్వగానే అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించి వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందన్నారు.

## కౌలుట్ల స్వామి అభివృద్ధి పనులకు భూమిపూజ



**దేవనకొండ, డిసెంబరు 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో కొలువైన శ్రీ కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి, నిర్మాణణ పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలు శనివారం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కింద చేపట్టనున్న రూ.1.20కోట్లు ఆలయ అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ హనుమంతరెడ్డి, మండల జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుముంబా, వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, మండల నాయకులు హంపిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నిజాల్‌రెడ్డి, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, తెర్నేకల్ సర్పంచ్ అరుణ్ కుమార్, రామచంద్ర, కృష్ణ, నారాయణ, కబీర్, మద్దిలేటి, పెద్ద లింగన్న, రామాంజ నేయులు, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

## నంద్యాల ఐఎంఏకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ శాఖ పురస్కారం



**నంద్యాల విద్య, డిసెంబరు 16, ప్రభాతవార్త:** గత సంవత్సర కాలంలో వివిధ సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు, వైద్యవిజ్ఞాన సదస్సులు నిర్వహించినందుకు గుర్తింపుగా నంద్యాల ఐఎంఏ శాఖకు రాష్ట్ర శాఖ అత్యుత్తమ శాఖ పురస్కారమైన డా.పొట్లూరి గంగాధర్‌రావు స్మారక అవార్డు లభించినట్లు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ తెలిపారు. జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంతో ఈ అవార్డు లభించింది. నంద్యాల జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా.జఫ్రుల్లా, డా.చంద్రశేఖర్, కోశాధికారి డా.ఫణిల్‌కు అందజేశారు. సేవా కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో నంద్యాలకు మంచి పేరు తీసుకురా వడం జరిగిందన్నారు. ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటి స్వామి ఆలయానికి రూ.5.27లక్షల ఆదాయం



**బేతంచెర్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానానికి శనివారం రూ.5,27,855ల ఆదాయం చేకూరినట్లు ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బి.సీతారామచంద్రడులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామిఅమ్మవార్లకు పలు రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం, వివిధ సేవ, లడ్డూ విక్రయాల టిక్కెట్లు, విరాళాలు, అద్దెల ద్వారా ఈ మొత్తం చేకూరినట్లు వారు తెలిపారు. ఇందులో నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరుకు చెందిన ఎం.చిన్నయ్య అనే భక్తుడు ఆలయ అభివృద్ధి కోసం రూ.1,0,1150లు, క్రిష్ణగిరి మండలం కంబాలపాడు గ్రామానికి చెందిన జి.మహేశ్వరరెడ్డి అనే భక్తుడు రూ.80వేలు విరాళంగా ఇచ్చినట్లు ఈవో తెలిపారు. దాతలను స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను, జ్ఞాపికలను అందజేయడం జరిగింది. దేవస్థానంలో ఈనెల 21వ తేది నుండి 23వ తేది వరకు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా దేవస్థాన ఆవరణంలో జంతుబలుల నిషేధం ఉంటుందని ఆయా సమయాల్లో స్వామి వారి సన్నిధిలో కార్యక్రమాలు నిర్వహించుకునే భక్తులు వారి కార్యక్రమాలను వాయిదా వేసుకోవాల్సిందిగా ఈవో పాండురంగారెడ్డి కోరారు.

## అటవీప్రాంతాలో ప్లాస్టిక్ నిషేదం



**మహానంది, డిసెంబరు 16, ప్రభాతవార్త: మహానంది,** కృష్ణనంది అటవీ ప్రాంతాల్లో జనవరి మాసం నుండి ప్లాస్టిక్ వస్తువులను నిషేదిస్తున్నట్లు ఎఫ్‌ఆర్వో దినేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మహానంది క్షేత్రానికి నిత్యం భక్తులు అధిక సంఖ్యతో తరలివస్తుంటారు. తమ వెంట తెచ్చుకున్న తినుబండారాలు, ఇతర వస్తువులు ప్లాస్టిక్ కవర్‌లో తీసుకువచ్చి క్షేత్రపరిధిలో పారవేసి వెళ్తున్నారని తెలిపారు. అలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలు వన్యప్రాణులకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని అందులో భాగంగా అటవీప్రాంతంలో ప్లాస్టిక్ నిషేదాన్ని ఉన్నతాధికారుల అదేశాల మేరకు జనవరి 1 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. నల్లమల అటవీప్రాంతంలో విక్షణారహితంగా ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు అధికమయ్యాయని వాటిని నివారించేందుకు త్వరలో చర్యలు చేపడుతున్నట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు.

# సహకార సంఘం అభివృద్ధికి కృషి - జెడ్పీ చైర్మన్



**కొలిమిగుండ్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని సహకార సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని సహకార సంఘం కేంద్రం ఆవరణంలో నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్‌కు సహకార సంఘం సీఈవో కేశవ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ రూ.13.50లక్షల నిధులతో నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. కేంద్రం ఆవరణంలో మొత్తం 4 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, కార్యాలయం అభివృద్ధి చేపట్టనున్నట్లు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు సంబంధించిన ప్రతి పథకాన్ని అందించడం జరుగుతుందన్నారు. సహకార సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల సహకార సంఘం చైర్మన్ అంబటి రామసులోచనమ్మ, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, నందిపాడు గ్రామ సర్పంచ్ గురివిరెడ్డి, బిగాల వెంకటసుబ్బయ్య, అవుకు సహకార బ్యాంకు మేనేజర్ బాషా, కామిని గోపాల్‌రెడ్డి, హనుమంతుగుండం సహకార సంఘం చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ముబ్బు శివరామిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వైకాపా మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా అత్తార్ జాహీద్ హుస్సేన్ నియామకం



**బనగానపల్లె, డిసెంబర్16, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు అత్తార్ జాహీద్ హుస్సేన్‌ను వైకాపా రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శిగా వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈ సందర్భంగా వైకాపా మైనార్టీ విభాగ రాష్ట్ర కార్యదర్శి అత్తార్ జాహీద్ హుస్సేన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతోనే ఈ పదవి దక్కిందని ఆయన తెలిపారు. అదే విధంగా నాపై ఉన్న నమ్మకంతో ఇంతటి పదవిని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అలాగే బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వైకాపా పార్టీ విజయానికి తన వంతుగా అహర్నిశలు కష్టపడి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డిని చేసుకోవడానికి కృషి చేస్తానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వెలుతున్నాయని గడప గడపకు వెళ్లినప్పుడు ప్రజలు స్వయంగా తెలియజేస్తున్నారని అదే విధంగా గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. ఇదే విధంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## పథకాలు అమలుకావాలంటే వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ, డిసెంబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు వైకాపా ప్రభుత్వం అమలుచేసి రాష్ట్ర ప్రజల అభిమానం చూరగొన్నదని మళ్లీ ఈసంక్షేమ పథకాలు సక్రమంగా అమలుకావాలంటే వైయస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని బాచేపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం వైసీపీ మండల అధ్యక్షులు, బాచేపల్లె ఎంపిటిసి కొట్టి నాగేశ్వర్‌రావు అధ్వర ంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజలకు అన్ని విధాల ఉపయోగకరమైన సంక్షేమ పథకాలను వివరించి జాబితాను అందించారు. గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, గూబగుండం వెంకటసుబ్బారెడ్డి, డా.శీలం నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు, కార్యకర్తలు, వాలంటీర్లు, అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా రాజ్‌కుమార్ ఫౌండేషన్ వార్షికోత్సవం



**కర్నూలు రూరల్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బిర్లాగేట్ నందు బ్రహ్మరెడ్డి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జరిగిన రాజ్‌కుమార్ ఫౌండేషన్ 7వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్ కుమారి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు బి రత్నకుమారి ఆహ్వానం మేరకు కర్నూలు నగర మేయర్ బివై రామయ్య, కర్నూలు స్పెషల్ డిఎస్పీ ఎస్ మహబూబ్ భాషాలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. వివిధ రంగాలలో 65మంది విశిష్ట వ్యక్తులకు సమాజ సేవలో విశిష్ట సేవలు అందించిన వారిని గుర్తించి వారిని సన్మానించి శాలువాతో సత్కరించి మొమెంటోను అందచేశారు. ఈ సందర్బంగా బివై రామయ్య మాట్లాడుతూ స్థాపించిన అతితక్కువ కాలంలోనే కరోనా లాంటి కష్టకాలాలలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు పేదప్రజలకు, దీనులకు సేవా కార్యక్రమాలు చేయడంలో రాజ్‌కుమార్ ఫౌండేషన్ వారు ముందు వరుసలో ఉన్నారన్నారు. స్పెషల్ డిఎస్పీ మహబూబ్ భాషా మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉందన్నారు. కొందరు తల్లిదండ్రులకు, మరికొందరు సమాజానికి సేవ చేస్తారని ఇది అభినందించదగ్గ విషయమన్నారు. వ్యవస్థాపకురాలు బి రత్నకుమారి మాట్లాడుతూ అనారోగ్యంతో అకాల మృతి చెందిన మా సోదరిని రాజ్‌కుమార్ జ్ఞాపకార్థం ఈ సేవా సంస్థను నెలకొల్పి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో కూడా నగరంలో ఉన్న అనాథలు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని హక్కున చేర్చుకుని అన్ని రకాలుగా సహాయ కార్యక్రమాలు అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహిజాబిన్ దళిత్ శక్తి ఫౌండేషన్ ఢిల్లీ(ప్రధాన కార్యాలయం) విజయకుమార్, డిఎస్‌ఎఫ్ నేషనల్ చైర్మన్, ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాగస్వామి నాయక్, రాయపాటి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే మంత్రి బుగ్గన లక్ష్యంగా మారింది

**- డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి**



**బేతంచెర్ల, డిసెంబర్16, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తే బెదిరింపులకు భయపడే ప్రసక్తేలేదని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం నందు శనివారం మండల కన్వీనర్ యల్లు నాగయ్య అధ్యక్షతన ఆర్ఎస్ రంగాపురం క్లస్టర్, గ్రామాల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా విజయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆర్థిక మంత్రి బుగ్గన తన ఆర్థిక సామ్రాజ్యాన్ని అక్రమ మార్గంలో విస్తరించేందుకు అక్కడక్కడా కొన్ని రోడ్లు వేసి వాటి పై పాదయాత్ర చేస్తున్నారని పల్లెల్లో అభివృద్ధి శూన్యమని ఆయన ఆరోపించారు. పది శాతం పనిచేస్తే వంద శాతం పూర్తయినట్లు బోర్డులు పెట్టుకోవడం అది ఆర్థిక మంత్రికే చెల్లుతుందన్నారు. తన అక్రమ సంపాదన పై పెట్టిన శ్రద్ధ గెలిపించన ఆశయాలకు అనుగుణంగా పాలన చేయడంలో పెట్టలేదన్నారు. నిజంగానే అభివృద్ధి చేసి ఉంటే పల్లెపల్లెకు వెళ్లి అభివృద్ధి పనులు వివరించేవాడని ఆయన అన్నారు. ఇక ఆర్థిక మంత్రికి ప్రజలే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. కార్యకర్తలు పార్టీ విజయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, రాష్ట్రఎస్సీసెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, యుగంధర్‌బాబు, బుక్కాపురం సర్పంచ్ నాగరాజు, తిరుమలేష్ చౌదరి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మన్న, మునేశ్వరరెడ్డి, జగదీశ్వరరెడ్డి, వెంకటేశ్వర గౌడ్, పూల మద్దిలేటి, మనోహర్, వెంకటరాముడు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి లొద్ద శేఖర్, గుడిసె మద్దిలేటి, గోపాల్‌రెడ్డి, పద్మనాభుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై దృష్టిసారించండి : డిఎస్పీ



**ఆస్పరి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల సందర్భంగా ఆస్పరి మండలంలో సమస్యాత్మక గ్రామాలపై దృష్టిసారించాలని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. పత్తికొండ డిఎస్పీగా భాద్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి ఆస్పరి పోలీస్‌స్టేషన్‌కు రావడంతో పోలీస్ సిబ్బందితో గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసులు, రికార్డులను పరిశీలించారు. అలాగే మండలంలో జరిగిన నేరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామాల్లో జరుగుతున్నటువంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని సిబ్బందికి సూచించారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పంచాయతీకి పోలీసును నియమించామన్నారు. గ్రామంలో జరిగే సమస్యలను ఎప్పటికప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చేవారితో మర్యాదగా మెలగాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండ గ్రామాల్లో గస్తీ పెంచాలన్నారు. పోలీసులు విధినిర్వహణలో ముందుండాలన్నారు. ఈయన వెంట ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్‌లు వున్నారు.

# కురువ వెంకటేష్ కుటుంబాని పరమర్శించిన

**- మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి**



**గోనెగండ్ల డిశంబరు16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలోని టీడీపీ సీనియర్ నాయకులు కురువ ఈరన్న కుమారుడు వెంకటేష్ నిన్నటి రోజున గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి ఒంటెడుదిన్నె గ్రామానికి చేరుకొని మృతి చెందిన కురువ వెంకటేష్ కుటుంబాన్ని ఆయన పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన కురువ వెంకటేష్ కుటుంబానికి టీడీపీ పార్టీ అన్ని విదలుగా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్సీ కాలనికి చెందిన ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ తిమ్మయ్య నిన్నటి రోజున విధులు నిర్వస్తూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. మృతి చెందిన తిమ్మయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళిలర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకున్నారు. మృతి చెందిన తిమ్మయ్య కుటుంబాని ్న ఓదార్చి వారికి ధైర్యం చేప్పారు. ఈకార్యక్రమంలో టీడీపీ టౌన్ అధ్యక్షులు టి.రమేష్‌నాయుడు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామాంజినేయులు, మునిస్వామి, ఫకృద్దిన్ పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువాను అందజేసిన పూర్వపు విద్యార్థి



**పగిడ్యాల, డిశంబరు 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2002 -2023వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థి కటారి మదనకృష్ణపాఠశాలమీద ఉన్న అభిమానంతో 8అరల ఒక బీరువాను విరాళంగా శనివారం అందజేసినట్లు హెచ్ఎం కె.మధుసూధనరరావు తెలిపారు. పూర్వపు విద్యార్థి డాక్టర్ కటారి మదనకృష్ణ ఐఐటి బాంబే నందు ఎంటెక్, పారిస్‌లో పిహెచ్‌డి చేశారు. ప్రస్తుతం కెమిస్ట్రిఫ్యాకల్టీగా హైదరాబాద్ నందు ఐఐటి-జెయియి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. పాఠశాల అవసరాల నిమిత్తం అవసరమైన రూ. 12000లు విలువగల 8అరల బీరువాను అందజేసిన సందర్భంగా పూర్వపు విద్యార్థి తండ్రి కటారి కేశాలు ను పాఠశాల ప్రధానోపాధ్యాయులుకె. మధుసూధనరావు, అధ్యక్షతన దుశ్శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. హెచ్ఎం పాఠశాల పూర్వపు విద్యార్థి పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సీనియర్ ఉపాధ్యాయులు రషీద్‌మియ్యా, క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, ఖో-ఖో కోచ్ శివ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలు బడిలో 100శాతం ఉండాలి

**నందికొట్కూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 100 శాతం బడి ఈడు పిల్లలు బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినీలు బడి ఈడ పిల్లలు బడిలోనే ఉండాలి పని వద్దు చదువే ముద్దు అని నినాదాలు చేస్తు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు బడి మానివేసిన పిల్లల తల్లిదండ్రులతో కలిసి చదువు వలన కలిగే ఉపయోగాలను చిన్నారుల భవిషత్తు ఏ విధంగా ఉంటుందో వివరించి బడి మానివేసిన 10 మంది 10వ తరగతి విద్యార్థులను బడిలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, కమిటీ అధ్యక్షులు చక్రపాణి, స్టాఫ్ భాస్కర్‌రావు, ఖాజాహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం ప్రాజెక్టు ముంపు గ్రామాల నిరుద్యోగుల సమస్య సి.యం.దృష్టికి



**నందికొట్కూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపుకు గురైనా గ్రామాలకు సంభంధించిన నిర్వాసితుల, నిరుద్యోగుల సమస్యను నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. గత నెలలో ఎమ్మెల్యే శ్రీశైలం ప్రాజెక్టుముంపు గ్రామాల నిరుద్యోగుల సమస్యపై చర్యలు తీసుకోవాలని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగాలు కల్పించాలని కోరుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికి లేఖ రాశారు. దీనిపై సి.యం. స్పందించారు. సి.యం.కార్యాలయం నుండి ముఖ్యమంత్రి కార్యదర్శి ధనుంజరెడ్డి పేరిట నీటి వనరుల శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ అంధిందని శనివారం ఎమ్మెల్యే విలేఖర్లకు తెలిపారు. ఈ లేఖలో జీఓ నెం.98 ప్రకారం నీటి ముంపు గ్రామాలలోని అర్హులైన 674 మంది అభ్యర్థులకు ఉద్యోగాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్లుగా ఎమ్మెల్యే తెలిపారు. వీలైనంత తర్వగా ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎక్కడైతే క్రమశిక్షణ ఉంటుందో అక్కడ విద్యార్థుల్లో నైతిక విలువలు ఉంటాయి



**నంద్యాల, డిసెంబరు 16, ప్రభాతవార్త:** భారత స్కౌట్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య, డీఈఓ సుధాకర్‌రెడ్డిలు పాల్గొని ప్రసంగించారు. ఈసంస్థలో చేరిన విద్యార్థులు క్రమశిక్షణతోపాటు ఉన్నతస్థాయి విలువలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏదైనా విపత్తులు సంభవించినప్పుడు స్కౌట్ విద్యారులు ముందు వరుసలో ఉండి సేవా కార్య క్రమాలు నిర్వహిస్తారని వారు తెలిపారు. జిల్లా సెక్రటరీ తూర్పు లింగారెడ్డి తన ఆదాయంలో 10శాతం ఈసంస్థకు కాంట్రిబ్యూషన్ ఇస్తానని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలు మృతి

**బండిఆత్మకూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని పార్నపల్లె గ్రామంలో శనివారం ట్రాక్టర్ ఢీకొని రంగమ్మ అనే మహిళా మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే పార్నపల్లె గ్రామానికి చెందిన రంగమ్మ సాయంత్రం తమ పశువుల పాకవద్దకు వెళ్తుండగా బండిఆత్మకూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ నంద్యాల నుండి బండిఆత్మకూరుకు వెళ్లే మార్గంలో వృద్ధురాలిని ఢీకొట్టడంతో వృద్ధురాలు మతిస్థిమితం లేకుండా పడిపోయింది. ట్రాక్టరు అదుపుతప్పి అదేగ్రామానికి చెందిన లక్ష్మీరెడ్డి ఇంటిగోడను తాకినట్లు అక్కడి స్థానికులు పేర్కొంటున్నారు. ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడ్డ రంగమ్మను కుటుంబ సభ్యులు నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక వృద్ధురాలు మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లిఖార్జున సంఘటనస్థలానికి పోలీసులను పంపి దర్యాప్తు ప్రారంభించి ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించారు.

## వృద్ధురాలి ఫంక్షర్ షాపులో వరుస దోపిడీలు

**-ఇప్పటికే మూడుసార్లు దోపిడీ**

**-నిందితున్ని పట్టుకోవాలని వృద్ధురాలు పోలీసులకు విజ్ఞప్తి**



**బండిఆత్మకూరు, డిసెంబరు 16, ప్రభాతవార్త:** మండలంలోని పార్నపల్లె గ్రామంలో ఫంక్షర్‌షాపు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్న వృద్ధురాలు ఉశేన్‌బీ దుకాణంలో వరుసగా ఇప్పటికి మూడుసార్లు దోపిడీ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి ఫంక్షర్ షాపు తాళాలు పగలగొట్టి పెట్రోల్, కొంత డబ్బు తీసుకెళ్లారు. బాధితురాలు ఉశేన్‌బీ మాట్లాడుతూ గతంలో కూడ రెండుసార్లు ఇలాగే దోపిడి జరిగిందని రూ.30 లీటర్ల పెట్రోలు, రూ.5 వేలు నగదు తీసుకెళ్లారని ఉశేన్‌బీ అవేదన వ్యక్తం చేశారు. అదేగ్రామానికి చెందిన కొంతమంది తన దుకాణంలో దోపిడికి పాల్పడుతున్నారని వృద్ధురాలు కన్నీటీపర్యంతం అయ్యారు. ఇలా వరుసగా దొంగతనాలు చేసి తన కడుపుకొడుతున్నారు. గతంలో పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ప్రయోజనం లేదని ఆమె తెలిపారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి నిందితులను పట్టుకొని శిక్షించాలని ఆమె కోరారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లిఖార్జున వృద్ధురాలి దుకాణం వద్దకు సిబ్బందిని పంపి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.